# శుభస్వాగతం

# తెలుగు విభాగం



## శ్రీ కోనసీమ భానోజీ రామర్స్ కళాశాల

## అమలాపురం

# డాక్టర్ ఎస్.ఆర్.ఎస్.కొల్లూరి

ఎమ్.ఏ.,ఎమ్.ఏ.,ఎమ్.ఏ.,పి హెచ్.డి

## తెలుగు విభాగాధిపతి

ఎస్.కె.బి.ఆర్.కళాశాల,అమలాపురం

చరవాణి :92472 72066  dr.srskolluri@gmail.com



# అలంకారాలు

- కావ్య సరస్వతికి శోభను చేకూర్చేవి అలంకారాలు.
  ‘అలం’ శబ్దానికి ‘కృ’ ధాతువు చేరి ‘అలంకారం’ అనే రూపం సిద్ధించింది. అలంకారమంటే భూషణం అని అర్థం. ఇవి కావ్య సౌందర్యాన్ని పెంపొందించి, శోభను కలిగిస్తాయి.

- భోజుడు 'సరస్వతీ కంఠాభరణం'లో మూడు విధాలుగా పేర్కొన్నాడు. శబ్ద, అర్థాలంకారాలతో పాటు ఉభయాలంకారాలను (శబ్దార్థ మిశ్రమాలు) వివరించాడు.
- ఆ తర్వాత మమ్మటుడు, రుయ్యకుడు, విశ్వనాథుడు, విద్యానాథుడు లాంటివారు మిశ్రాలంకారాల గురించి ప్రస్తావించారు.

- అలంకారాల్లో ప్రధానమైనవి

1. శబ్దాలంకారాలు
2. అర్థాలంకారాలు.

## శబ్దాలంకారాలు :

శబ్దవైచిత్రి రమణీయత వల్ల కావ్యానికి సౌందర్యాన్ని చేకూర్చేవి శబ్దాలంకారాలు. సంగీతానుగుణ్యమైన శ్రవణపేయతతో పాఠకులకు ఆహ్లాదం కలిగించేవి శబ్దాలంకారాలు.

ఇవి ఆరు రకాలు.

1. వృత్త్యనుప్రాసం
2. ఛేకానుప్రాసం
3. లాటాను ప్రాసం
4. యమకం
5. ముక్తపదగ్రస్థం
6. అంత్యానుప్రాసం

# 1.వృత్త్యానుప్రాసం:

ఒకటి లేదా రెండు మూడు వర్ణాలు పునరుక్తాలై ఆహ్లాదం కలిగిస్తే అది వృత్త్యనుప్రాసం.

ఉదా:

‘హరిహరిసిరియురమునగలహరి’

ఇందులో ‘ర’కారం పునరుక్తమై,ఆహ్లాదం కలిగిస్తోంది. అందువల్ల ఇది వృత్త్యనుప్రాసం.

## 2.ఛేకానుప్రాసం:

అర్థ భేదం ఉన్న రెండేసి హల్లులు అవ్యవధానంగా పునరుక్తమై ఆహ్లాదాన్ని కలిగిస్తే అది ఛేకానుప్రాసం. ఛేకులంటే పండితులు అని అర్థం. ఛేకులకు ఆహ్లాదం కలిగించే అనుప్రాసం ఛేకానుప్రాసం.

ఉదా :

‘కందర్పదర్పములగు సుందర దరహాస రుచులు’.

ఈ లక్ష్యంలో దర్ప-దర అనే రెండేసి హల్లులు అర్థభేదంతో పునరుక్తమయ్యాయి. కాబట్టి ఇది ఛేకానుప్రాసం.

## 3.లాటాను ప్రాసం:

అర్ధ భేదం లేకుండా, తాత్పర్య భేదం ఉన్న శబ్దాలు పునరుక్తాలై ,ఆహ్లాదాన్ని కలిగిస్తే అది లాటానుప్రాసం.

ఉదా:

‘కమలాక్షునర్చించు కరములు కరములు శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ’

‘కరములు’, ‘జిహ్వ’ శబ్దాలు తాత్పర్య భేదంతో పునరుక్తాలైనందువల్ల ఇది లాటానుప్రాసం.

## యమకము:

అర్ధభేదముగల అక్షరముల సమూహామును మరల మరల ప్రయోగింపబడినచో దానిని యమకము అంటారు.

ఉదా:

‘మన సుభద్ర మనసుభద్రమయ్యె’

సుభద్ర అనే అక్షరాలు అర్థభేదంతో అవ్యవహితంగా వచ్చాయి. కాబట్టి ఇది యమకం.

## 5.ముక్తపదగ్రస్థం:

మొదటి పాదం చివరి పదం రెండో పాదంలో మొదటి పదంగా రావడాన్ని ముక్తపదగ్రస్థం అంటారు. అంటే విడిచిన పదాన్ని గ్రహించడం అని అర్థం.

ఉదా :

'సుదతీ నూతన మదనా
మదనాగతురంగ పూర్ణ మణిమయసదనా'

మొదటి పాదం చివర ఉన్న 'మదనా' పదం రెండోపాదం మొదటిపదంగా వచ్చింది.
అందువల్ల ఇది ముక్తపదగ్రస్థం.

# అంత్యానుప్రాసం:

ప్రతి పాదం చివరన ఒకే అక్షరం లేదా పదం రావడాన్ని అంత్యాను ప్రాసం అంటారు.

ఉదా:

కమనీయశుభగాత్రు - కంజాతదళనేత్రు
వసుధాకళత్రు - పావన చరిత్రు

'త్రు' అనే అక్షరం పాదాల చివర వచ్చినందువల్ల ఇది అంత్యానుప్రాసం.



# ధన్యవాదాలు